# హైరిస్క్ కేసులకు సరైన పరిష్కారం

# శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్






## "హై-రిస్క్ కేస్" చాలెంజిగా తీసుకొని కొంత టైంలోనే దిగ్విజయంగా పూర్తి

- ఎన్నో ఏండ్లుగా క్యాన్సర్ గడ్డతో బాధపడుతున్న మహిళకు విముక్తి
- అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్‌తో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తొలగింపు
- ముఖ నరాల గాయం కాకుండా ఆపరేషన్ సక్సెస్
- ఆపరేషన్‌ను సక్సెస్ చేసిన టాప్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.అవినాష్, డా.వేణుగోపాల్
- పూర్తి ఆరోగ్యంతో తిరిరి ఇంటికి నేడు ఇంటికి వెళ్లనున్న బాధితురాలు
- వైద్య బృందానికి కన్నీటి కృతజ్ఞతలు తెలిపిన రోగి బంధవులు
- బాధపడుతూ వచ్చిన వారిని తిగిరి సంపూర్ణ ఆరోగ్యంతో పంపడమే మా లక్ష్యం
- శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి

శామ్, సెప్టెంబర్17(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెంలోని విద్యానగర్‌లో గల శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ హైరిస్క్ కేసులకు సరైన పరిష్కార వేదికగా నిలుస్తోంది. అత్యాధునిక వైద్య సదుపాయాలు అందిస్తూ ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, మహబూబాబాద్ వంటి ఇతర జిల్లాలతో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజల మన్ననలు సంపాదించుకుంటోంది. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, విజయవాడ వంటి పట్టణాలకే పరిమితమైన వైద్య సదుపాయాలను సైతం ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసులకు అందిస్తూ అందరిచేతా ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఎన్నో ఏండ్లుగా క్యాన్సర్ గడ్డతో పాటు బిపి, షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఓ మహిళకు అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ముఖంపై ఉన్న క్యాన్సర్ గడ్డను తొలగించి ఎండ్ల నాటి వ్యథకు విముక్తి కలిగించారు. ఒక "హై-రిస్క్ కేస్" చాలెంజిగా తీసుకొని కొంత టైంలోనే దిగ్విజయంగా పూర్తి చేశారు ఇక్కడి వైద్యులు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..



ఖమ్మం జిల్లా కల్లూరు ప్రాంతానికి చెందిన ఓ మహిళ మధుమేహం, థైరాయిడ్, బిపి వంటి దీర్ఘకాళికా జబ్బులతో పాటు ట్యూమర్ ఓవర్ లెఫ్ట్ పరోటిడ్‌తో కొద్దికాలంగా బాధపడ్తున్నారు. తాను అనుభవిస్తున్న బాధకు సరైన చికిత్స కొత్తగూడెంలోని శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో ఉంటుందని భావించి శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎం.డి డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడిని సంప్రదించగా, హైదరాబాద్ నుండి టాప్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్‌ను పిలిపించి సరైన వైద్య పరీక్షలు నిర్వహించి ముఖంపై ఉన్న గడ్డ తొలగించాలని నిర్ధారించారు. కాగా సర్జికల్ టీమ్ డాక్టర్ అవినాష్, డాక్టర్ శైలేష్ కుమార్, అనస్థీషియా క్రిటికల్ కేర్ డాక్టర్ వేణుగోపాల్ నడికుడి వారి టీముతో కలిసి ఆ మహిళకు చెంపపైన క్యాన్సర్ గడ్డను శస్త్ర చికిత్స చేశారు. అది ముఖంపై కావడంతో జాగ్రత్త వహించి ముఖ నరాల గాయం కాకుండా దాదాపు 3గంటల పాటు శస్త్ర చికిత్స చేసి క్యాన్సర్ గడ్డ నుంచి విముక్తి కలిగించారు. హైదరాబాద్ నుండి టాప్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్, డాక్టర్ వేణుగోపాల్‌తో సంప్రదించి మ్యానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శైలేష్ కుమార్ ఆ మహిళ పేషెంట్ ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేదని, శాస్త్ర చికిత్స చాలా బాగా జరిగిందని, పేషంట్ ప్రస్తుతం బాగానే ఉన్నారని, కోలుకుంటున్నారని తెలిపారు. నేడు రోగిని డిచార్జి కూడా చేస్తున్నామని తెలిపారు. ఈ హైరిస్కు సర్జరీ చేసిన డాక్టర్స్ టీం ఎం.ఎస్, ఎం.సీ.హెచ్ డాక్టర్. అవినాష్, శ్రీకృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్, సర్జన్ ఎం.బి.బి.ఎస్, డీఎన్‌బి డాక్టర్ శైలేష్ కుమార్ నడికుడి, ఎం.బి.బి.ఎస్, ఎం.డి, డాక్టర్ వేణుగోపాల్, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్‌ను అతి తక్కువ ఖర్చుతో చేయడమే కాకుండా పెద్ద పట్టణాలకే పరిమితమైన చికిత్సను కొత్తగూడెం పట్టణంలోనే అందించి క్యానర్స్ గడ్డను తొలగించిన వైద్య బృందానికి రోగి బంధువులు కన్నీటి కృతజ్ఞతలు తెలిపారు.

# విజయబేరి సభకు కదిలిన పొట్ల సేన

శామ్, సెప్టెంబర్17(కెరటం ప్రతినిధి)

తుక్కుగూడ వేదికగా జరుగుతున్న భారీ బహింగ సభకు మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి ఉపాధ్యక్షులు, మ్యానిఫెస్టో కమిటీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం నుండి విజయభేరీకి భారీ ఎత్తున జన సందోహంతో 100 కార్లలో బయలుదేరిన ఆయన అనుచరులు బయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జె బి శౌరీ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎల్‌డిఎం కోఆర్డినేటర్ మోత్కూరు ధర్మారావు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, గరీబ్‌పేట ఎంపీటీసీ కసనబైన భద్రం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, సీనియర్ న్యాయవాది ఎల్లంకి వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ గౌస్, పాల్వంచ పట్టణ నాయకులు కాపా శ్రీను, బట్టు మురళి నాయక్, హెచ్ మధు, గిరి ప్రసాద్, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు రామగిరి లక్ష్మణాచారి, శివ గాండ్ల, సురేష్ ఉప్పరపు, నరసింహారావు, సుజాతనగర్ మండల నాయకులు కోటేష్ నాయక్, సంగు యాలాద్రి, బండా శ్రీను, మనోజ్ నాయక్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

